అన్ని వసతులతో సొంత ఇళ్లు

- జగనన్న కాలనీల్లో చురుగ్గా నిర్మాణాలు
- కల్వర్టులు, రహదారులు, ఫలసాయం ఇచ్చే మొక్కలపై దృష్టిపెట్టిన అధికారులు



నేమాం లే అవుట్ వద్ద దూదేకుల కాల్వపై పైపు కల్వర్టు నిర్మాణ పనులు

కాకినాడ రూరల్: నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. 32 వేల లబ్ధిదారులకు స్థలాలు మంజూరు కాగా తిమ్మాపురం లేఅవుట్‌లో 500 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. నేమాంలో నిర్మాణాలతో పాటు గృహ ప్రవేశాలు సైతం చురుగ్గా జరుగుతున్నాయి. పండూరు, నేమాంలోని మరో మూడు లే అవుట్లలో పనులు వేగవంతమయ్యాయి. గత ఏడాది డిసెంబరులో నేమాం – 4 లేవుట్‌ను ఎమ్మెల్యే కన్నబాబుతో కలసి కలెక్టర్ కృతికా శుక్లా ప్రారంభించారు. ఈ లే అవుట్‌లో సుమారు 5295 మందికి ఇళ్ల పట్టాలు కేటాయించగా, అందులో 1184 మందికి ఇళ్లు మంజూరు చేశారు. వలసపాకల, వాకలపూడి, సూర్యారావుపేట, తూరంగి, సర్పవరం, రేపూరు, రమణయ్యపేట, పి.వెంకటాపురం, కొవ్వూరు, కొవ్వాడ, ఇంద్రపాలెం, గంగనాపల్లి, చీడిగ గ్రామాల లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారు. లే అవుట్‌లలో రహదారులు మంజూరు చేశారు. అలాగే ఫలసాయం ఇచ్చే మొక్కలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి స్వయంగా కొబ్బరి మొక్కలు నాటారు. నేమాం గ్రామం నుంచి బీచ్ రోడ్డుకు వెళ్లే మార్గాన్ని ఉన్న ఈ మార్గంలో ఉన్న దూదేకుల కాల్వ పాటి లే అవుట్‌లోకి ప్రవేశించేందుకు రెండు కల్వర్టులు ప్రతిపాదించారు. లే అవుట్‌లో వచ్చే రెండు ప్రధాన రోడ్లుకు ఎదురుగా కాల్వపై సుమారు రూ.70 లక్షలతో కల్వర్టు పనులు చేపడుతున్నారు. ఇప్పటికే 70శాతం పనులు పూర్తయ్యాయని, మరో రూ.14 లక్షల పనులకు అంచనాలు తయారు చేసినట్టు ఇరిగేషన్ డీఈ శేషగిరి తెలిపారు.

గృహ నిర్మాణాలకు అనువుగా లే అవుట్



సొంతింటి కలను జగనన్న ఇళ్ల పథకం సాకారం చేసింది. నా స్థలం ఉన్న నేమాం–4 లేవుట్‌లో అన్ని సదుపాయాలు ఉన్నాయి. ఎమ్మెల్యే కన్నబాబు, అధికారులకు ధన్యవాదాలు.

– ఎ.సీతామహాలక్ష్మి, వలసపాకల

నేమాం గ్రామానిదే భవిష్యత్



ఇక్కడి లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణాలు పూర్తయితే కాకినాడ రూరల్ మండలం నుంచి వచ్చే సుమారు 50 వేల మందితో నేమాం గ్రామానికి ఉజ్వల భవిషత్ ఉంటుంది. ఇక్కడి మౌలిక వసతుల కల్పనకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

– రామదేవు సూర్యప్రకాశరావు, నేమాం సర్పంచ్

అర్హులకు సంక్షేమ ఫలాలు



వృద్ధురాలికి ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

- ఎమ్మెల్యే ద్వారంపూడి
- 7వ డివిజన్‌లో గడప గడపకూ..

బోట్‌క్లబ్: అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. స్థానిక 7వ డివిజన్‌లోని రేచర్లపేటలో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడున్నర ఏళ్లుగా ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా సీఎం జగన్ ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున కేటాయించారన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి అధికారంలో కొనసాగితే ప్రజలకు ఎంతో మేలని అన్నారు. చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, నగర వైఎస్సార్ సీపీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నాగనరసింహారావు, మాజీ డిప్యూటీ మేయర్ పుసులేటి వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి తొంపల తాతారావు, మాజీ కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, కర్రి శైలజ, సిగల మధు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఉప్పాలమ్మతల్లి గ్రామోత్సవం



గరగల గ్రామోత్సవం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి

కరప: గ్రామదేవత ఉప్పాలమ్మతల్లి గ్రామోత్సవాన్ని గురువారం నిర్వహించారు. యాగశాలలో మొసలపల్లి గ్రామవాస్తవ్యులు బ్రహ్మశ్రీ పి.సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో 11 మంది దంపతులతో వివిధ పూజలు చేశారు. అనంతరం అమ్మవారు, ద్వారపాలకుల విగ్రహాలను, గరగలను గరగనృత్యాలు, తప్పెటగుళ్లు, బాణసంచా కాల్పులతో ఊరేగించారు. ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి గరగ శిరస్సున ధరించి మొక్కు తీర్చుకున్నారు. ఐదో తేదీ ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు దంపతులతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని ఆలయకమిటీ తెలిపింది.

ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన



ప్రదర్శనలో చీరలను చూస్తున్న మహిళలు

బోట్‌క్లబ్: స్థానిక నాగమల్లితోట జంక్షన్ వద్ద ద్వారంపూడి భాస్కర్‌రెడ్డి, పద్మావతి కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన వసుధ ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, సీతాకాంత్ మాట్లాడుతూ గృహిణులు, మహిళలు, విద్యార్థినులకు ఉపయోగపడేలా 50 పైగా డిజనర్లు రూపొందించిన వస్త్రాలను ప్రదర్శనలో ఉంచామన్నారు. ఈ ప్రదర్శన ఈ నెల 4వ తేదీ రాత్రి 9 గంటలు వరకూ ఉంటుందన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు సమాయత్తం



ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన, ఎమ్మెల్యే, అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు

సామర్లకోట: మహాశివరాత్రి సందర్భంగా భక్తుల వసతులకు, గోదావరిలో కలుషిత జలాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆర్డీఓ బి.వెంకటరమణ తెలిపారు. పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమార రామభీమేశ్వర ఆలయంలో స్వామి వారి కల్యాణం, మహాశివరాత్రి ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. భక్త సంఘ నాయకులు బిక్కిన సాయి, రాజశేఖర్, నూతలపాటి అప్పలకొండ, బీజేపీ నాయకుడు సుంకవిల్లి బాపిరాజు, కౌన్సిలర్ నేతల హరిబాబు వివిధ సమస్యలపై ఆయనకు వివరించారు. దీంతో ఆర్డీఓ నీటి పారుదల, కాలుష్య నివారణ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇస్తామని చెప్పారు. క్యూలైన్ల ఏర్పాటుపై దేవదాయశాఖ అధికారులకు ఆదేశాలిస్తామని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఆరోగ్య విభాగం అధికారులు హాజరుకాకపోవడంతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని అన్నారు.

భక్తులకు అన్నదానం, వాటర్ ప్యాకెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు పారిశ్రామిక వేత్త కర్రి వెంకట్రాజు తెలిపారు. వాసవీ యూత్, ఫ్రెండ్ అసోసియేషన్ నుంచి ఏటా సుమారు 20వేల మందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. లయన్స్ క్లబ్ నుంచి పాలు, మజ్జిగ, రొట్టెలు, మాజీ ఎంపీపీ కొండపల్లి బ్రదర్స్ పాలు, మజ్జిగ, ఉప్పువారి సత్రం నుంచి మజ్జిగ పంపిణీ చేస్తున్నట్టు ట్రస్టు బోర్డు చైర్మన్ మట్టపల్లి రమేష్‌బాబు తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో ఉత్సవాలు అంతరాయం లేకుండా నిర్వహించాలని ఎమ్మెల్యే నిమ్మకాయల రాజప్ప సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ట్రస్టు బోర్డు చైర్మన్ మట్టపల్లి రమేష్‌బాబు, ఈఓ డి.నాగమల్లేశ్వరరావు, సభ్యులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

16 నుంచి ఉత్సవాలు..

ఈ నెల 16 నుంచి 21 వరకు పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఈఓ డి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ 16న ఉదయం విఘ్నేశ్వర పూజ, అంకురార్పణ, దీక్షాధారణ, మధ్యాహ్నం గ్రామోత్సవం, రాత్రికి కల్యాణం జరుగుతాయని తెలిపారు. 17న ఉదయం అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, 18న మహాశివరాత్రి తెల్లవారు జాము నుంచి భక్తులకు దర్శనం, 19న స్థానిక గాంధీచౌక్ నుంచి రథోత్సవం, 20న ఉదయం త్రిశూల స్నానం, తీర్థపు సేవ, 21న శ్రీపుష్ప యాగోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

ట్రాక్టర్–వ్యాన్ ఢీ : ట్రాఫిక్‌కు అంతరాయం



వీకే రాయపురం వద్ద రహదారికి అడ్డంగా నిలచిపోయిన ట్రాక్టర్, వ్యాన్

సామర్లకోట: కాకినాడ కెనాల్ రోడ్డులో గురువారం వీకే రాయపురం వద్ద ట్రాక్టరు, వ్యాను గురువారం ఢీకొన్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి వీకే రాయపురం నుంచి మాధవపట్నం వరకు వాహనాలు నిలచిపోయాయి. దాంతో మాధవపట్నం రైల్వే గేటు మీదుగా వాహనాలను మళ్లించారు. అదే విధంగా సామర్లకోట నుంచి వీకే రాయపురం మీదుగా కాకినాడ వెళ్లే వాహనాలను అచ్చంపేట ఏడీబీ రోడ్డు మీదుగా మళ్లించారు. ఇంద్రపాలెం పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

నవోదయ అడ్మిట్ కార్డుల విడుదల

పెద్దాపురం: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో తొమ్మిదో తరగతి ప్రవేశ పరీక్షకు అడ్మిట్ కార్డులు విడుదల చేసినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లకు ఓ ప్రకటన విడుదల చేస్తూ 2023–24 విద్యా సంవత్సరానికి ఈ నెల 11న పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. విద్యార్థులకు అడ్మిట్ కార్డులను నవోదయ వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

క్లుప్తంగా

స్ఫూర్తి ప్రదాత నాయకర్

- నన్నయ వీసీ ప్రసాదరాజు



మల్లాడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ ప్రసాదరాజు తదితరులు

కాకినాడ రూరల్: విద్యాభివృద్ధి కోసం విలువైన భూములను కేటాయించడంతో పాటు ఎంఎస్ఎన్ చారిటీస్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన మల్లాడి సత్యలింగ నాయకర్ స్ఫూర్తి ప్రదాత అని నన్నయ వర్సిటీ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు అన్నారు. నాయకర్ వర్ధంతిని అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ప్రసాదరాజు ప్రిన్సిపాల్ కమలకుమారి, చారిటీస్ చైర్మన్ కార్తీక్ నాయకర్, మల్లాడి చంద్రకుమారి తదితరులతో కలసి నివాళులర్పించారు. వీసీ మాట్లాడుతూ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో చదవడం పూర్వ జన్మ సుకృతమన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ విద్యాభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. అంతకు ముందు వీసీకి విద్యార్థులు, సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.

వెంకట్రాజు సేవలు మరువలేనివి



వెంకట్రాజుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

కరప: స్థానిక పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ సభ్యుడు, సామాజిక కార్యకర్త యాళ్ల వెంకట్రాజు సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు తండ్రి వెంకట్రాజు ప్రథమ వర్ధంతి గురువారం కరపలో జరిగింది. శ్మశానవాటిక అభివృద్ధి, మార్కెట్ యార్డు నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. జెడ్పీటీసీ సభ్యుడు సుబ్బారావును, కుటుంబసభ్యులను పరామర్శించి, ఆయన సంతాపం తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు నక్కా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ అప్పనపల్లికి నివాళులు

కరప: మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ అప్పనపల్లి ఉమామహేశ్వరరావు జయంతి సందర్భంగా ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు గురువారం నివాళులర్పించారు. వేములవాడలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సొసైటీ మాజీ అధ్యక్షుడు అప్పనపల్లి శ్రీవెంకటనారయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీజేపీ నాయకులు

బోట్‌క్లబ్: స్థానిక తిలక్ వీధిలోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ స్కూల్‌లో గురువారం బీజేపీ దక్షిణ మండల అధ్యక్షులు చెక్కా రమేష్ ఆధ్వర్యంలో పరీక్షా పే చర్చ నిర్వహించారు. బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్‌కుమార్ పాల్గొని విద్యార్థులు కృషి, పట్టుదలతో పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న అదనపు కమిషనర్ నాగనరసింహారావు

కాకినాడ సిటీ: నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు గురువారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. 9వ డివిజన్‌లోని లక్ష్మీనగర్, గుడారిగుంట, రాజారామ్మోహన్‌రాయ్ నగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో పర్యటించి చెత్త సేకరణను పరిశీలించారు. రెడ్‌క్రాస్ ప్రాంతంలోని డ్రైనేజీల్లో పూడిక తొలగించాలని సూచించారు. రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు, సచివాలయ కార్యదర్శులు అవగాహన కల్పించాలని సూచించారు. శానిటరీ సూపర్‌వైజర్ జిలాని, ఇన్‌స్పెక్టర్ వర్మ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

పారదర్శకంగా రీ సర్వే పూర్తిచేయాలి

కార్పొరేషన్ కమిషనర్ రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న నగరపాలక సంస్థ కమిషనర్ రమేష్

కాకినాడ సిటీ: జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్ష పథకం కింద చేపట్టిన భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ కోరారు. స్మార్ట్ సిటీ కార్యాలయంలో గురువారం అడ్మిన్ సెక్రటరీలు, ప్లానింగ్ కార్యదర్శులు, రెవెన్యూ సెక్రటరీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీడీఎంఏ నుంచి 16ఏ ఫార్మేట్‌లో వచ్చిన ఆదేశాల అమలుపై సూచనలు ఇచ్చారు. ఇందులో భాగంగా ఆయా అసెస్మెంట్ నంబర్లు, ఇతర సమాచారాన్ని సర్వే నంబర్‌కు అనుసంధానం చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియను 15 రోజుల వ్యవధిలో పూర్తి చేసేలా సిబ్బంది, అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రీసర్వే వల్ల ఎన్నో భూ వివాదాలకు, సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, ఏసీపీ నాగశాస్త్రులు, టౌన్ సర్వేయర్ ఆచారి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాకినాడ సిటీ: విద్యుత్ స్తంభాల మరమ్మతుల నేపథ్యంలో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ జి.ప్రసాద్ గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. రామారావుపేట, ప్రకాశం వీధి, టౌన్ రైల్వేస్టేషన్ ఏరియా, శేషసాయివీధి, వెటర్నరీ హాస్పటల్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఈఈ కోరారు.

కరప: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల వల్ల శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏడీ జి.ప్రసాద్ తెలిపారు. కరపలో గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సబ్‌స్టేషన్‌లోని 11 కేవీ విద్యుత్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్నామని, దీంతో కరప, పేపకాయలపాలెం.

పెనుగుదురు గ్రామాల్లో నిర్దేశించిన సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సానా ఈశ్వరప్రసాద్ తెలిపారు.

కేన్సర్ అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ



కేన్సర్‌పై అవగాహన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ రూరల్: కేన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ఐడీఏను ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అభినందించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కన్నబాబు చేతుల మీదుగా ఐడీఏ ప్రచురించిన కేన్సర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ‘కేన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, ఈ కేన్సర్‌ని తొలిదశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చని అన్నారు. ఐడీఏ సభ్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, డాక్టర్ వెదురుపాక సతీష్, డాక్టర్ సువర్ణలను అభినందించారు. సర్పవరం ఎస్సై మురళీకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయమూర్తికి సత్కారం

కాకినాడ రూరల్: ఇటీవల రోటరీ పురస్కారం అందుకున్న మాజీ గవర్నర్ కేవీఎస్ ఆంజనేయమూర్తిని స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ గురువారం సత్కరించింది. రోటరీ డాక్టర్ శిరీష, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

చెరువు సుందరీకరణ పనులు వేగంగా చేయాలి



చెరువు పనులపై సూచనలిస్తున్న కురసాల సత్యనారాయణ

కరప: స్థానిక సామూహిక రక్షిత నీటి చెరువు వద్ద రూ.కోటితో చేపట్టిన వాకింగ్ ట్రాక్, సుందరీకరణ పనులు వేగంగా నాణ్యతతో పూర్తిచేయాలని నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ సూచించారు. గురువారం ఆయన స్థానిక నాయకులతో కలసి వాకింగ్ ట్రాక్ పనులు పరిశీలించారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి రూ.5 వేల సాయం



విద్యార్థి బీబీజాన్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న సాపే సుధాకర్

కాకినాడ సిటీ: సాపే సుధాకర్ స్వచ్ఛంద సేవా సంస్థ (ఎస్ఎస్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో కాకినాడ రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ చివరి సంవత్సరం చదువుతున్న మహమ్మద్ బీబీజాన్‌కు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ విద్యార్థి తండ్రి మరణించడంతో చదువు కొనసాగించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకుని కాలేజీ ఫీజు నిమిత్తం ఫౌండేషన్ చైర్మన్ సాపే సుధాకర్ రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

కాకినాడ క్రైం: గత నెల మూడో తేదీన రాజమహేంద్రవరం లాలాచెరువు సమీపంలో కాళ్ల మీదుగా బస్సు వెళ్లిన ప్రమాదంతో తీవ్ర గాయాలపాలైన రాజమహేంద్రవరం నామవరానికి చెందిన అర్జి పార్వతి (66) గురువారం కాకినాడ జీజీహెచ్‌లో మృతి చెందింది. తీవ్ర గాయాలపాలైన ఆమెను తొలుత రాజమహేంద్రవరంలోని ఆసుపత్రికి, అక్కడి నుంచి కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

బాధ్యతగా ఉందాం.. ప్రమాదాలు నివారిద్దాం

- జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మోహన్
- ముగిసిన జాతీయ భద్రతా వారోత్సవాలు



జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపులో మాట్లాడుతున్న డీటీసీ మోహన్

కాకినాడ సిటీ: మితిమీరిన వేగం, నిబంధనల ఉల్లంఘన, వాహనచోదకుల నిర్లక్ష్య ధోరణి తదితర అంశాలు రహదారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (డీటీసీ) ఎ.మోహన్ అన్నారు. గురువారం సాయంత్రం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల వల్ల పలువురు ప్రాణాలు కోల్పోతుండగా మరెందరో క్షతగాత్రులవుతున్నారన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో కుటుంబ పెద్దలు, యువకులే అధికంగా ఉంటున్నారన్నారు. మానవ తప్పిదాలే అధిక శాతం ప్రమాదాలకు కారణమని డీటీసీ అన్నారు. డ్రైవింగ్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన 12 మంది డ్రైవర్లకు నగదు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు, వాహనచోదకులకు ఆయన పలు సూచనలిచ్చారు.

ఇలా చేస్తే..

- సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. అత్యవసరమైన కాల్ అయితే వాహనాన్ని పక్కకు ఆపాలి.
- మద్యం తాగి వాహనం నడిపితే వారితో పాటు ఇతరులకూ ప్రమాదాలు జరుగుతుంటాయి.
- పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివే బాలురు, బాలికల సరదా తీర్చడానికి వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి.
- ద్విచక్ర వాహనచోదకులు విధిగా హెల్మెట్, కార్లు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి.
- మితిమీరిన వేగం ఎల్లప్పుడూ ప్రమాదకరమే.

ఈ పత్రాలు తప్పనిసరి..

రవాణేతర వాహనాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, వాహన బీమా పాలసీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య తనిఖీ పత్రం చోదకుల వద్ద ఉండాలి. రవాణా వాహనాలకు సంబంధించి పై పత్రాలతో పాటు పన్ను కట్టిన రసీదు, పర్మిట్ పత్రం, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలి. లేదంటే జరిమానా విధిస్తారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఎం.రత్నం, డిప్యూటీ సీఎంఈ ఎన్.రవిశంకర్, తుని డీఎం ఎస్ కిర్‌కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్ కె.ప్రభాకరరావు, అసిస్టెంట్ మేనేజర్ టి.బాలకృష్ణ, స్టేషన్ మేనేజర్ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల ప్రత్యేక సమావేశం

సామర్లకోట: మండల పరిషత్ ప్రత్యేక సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపీడీఓ డి.శ్రీలలిత గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఖాళీగా ఉన్న మండల ఉపాధ్యక్ష–1 ఎన్నికలకు సంబంధించి ఈ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. మండల ఉపాధ్యక్షురాలిగా పని చేసిన మలిరెడ్డి సూర్యావతి మృతితో ఈ పదవి ఖాళీగా ఉందన్నారు. ఎంపీటీసీల నిర్ణయం మేరకు ఎన్నిక ఉంటుందని చెప్పారు. మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలన్నారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి

కరప: టీడీపీ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. మండలం గొర్రిపూడిలో గురువారం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు.